Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol 30. Andhra Patrika Madras, Monday, 10-5-43 No. 32

రష్యాలో గొప్ప యుద్ధములు

క్యూబాను రంగంలో సోవియటు విజయాలు

లండను, మే 9:—

మాస్కోయందలి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రష్యాలో ఏనిమిషముబట్టిన అనిమిషము గొప్ప యుద్ధము జరుగవచ్చును. ఆర్కిటిక్ సముద్రమునుండి నల్లసముద్రమువరకు విస్తరించియున్న 2 వేల మైళ్లరంగములో అనేక ప్రదేశములలో జర్మనులు క్రొత్తసేనలను చేర్చుచున్నారు.

డాన్‌టెజ్జురంగములో రోడ్లుగట్టిపడి, గొప్ప యుద్ధములు జరుగుట కనువుగా నున్నవి.

క్యూబాన్ రంగము

ఇదివర కెన్నడు కనివిని యెరుగనంత ఘోరయుద్ధములు క్యూబానురంగములో నిప్పుడు జరుగుచున్నవి. ఈ రంగములో రష్యనుల ఉద్ధతి హెచ్చుగా నున్నది ఈశాన్యమునుండి నవరోసిస్కు వెలుపలివ్రాయమునకు వైపు త్వరితగతిని వెళ్లుచున్న రష్యావారు జర్మనీవారి ప్రథమశ్రేణులను భేదించి రెండవ రక్షణశ్రేణివద్దకు వచ్చియున్నారు. రష్యావారు యింకా కొన్నిగట్టలను వశపరచుకొని, రాత్రిపూట తాము కొత్తగా జయించిన స్థలములను బలపరచుకొనుచున్నారు.

ఒకగట్టకై అనేకగంటలసేపు జరిగినయుద్ధములో జర్మనులు వేయిశవములను యుద్ధరంగమున వదలిపెట్టి వెనుకకు బోవలసినవారైరి. అలసిపోయియున్న జర్మనుసేనలకు మధ్యనున్న రాకపోకల మార్గములను రష్యావారు ఛేదించుచున్నారు. రష్యావారి విమాన బలాధిక్యత నానాటికి హెచ్చుచున్నది. చాలదుర్గములను రష్యనులు వదలిపెట్టి వెళ్లిరి. తమ ప్రతిఘటన శిథిలముకాకుండ చూచుటకు జర్మనులు ఘోరముగా పోరాడుచున్నారు.

ఈ రంగమునందలి యితర భాగములలో గూడ జర్మనుల దాడులు మరలింపబడెను.

వెల్కీలూకి నైరుతిరంగము

యుద్ధరంగమునుండి వచ్చిన యీ క్రింది వార్తను మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు చేసెను:—

మనసైనికులు వెలికీలూకీ నైరుతిని రాత్రిసమయమున దాడులుగావించి, శత్రుస్థావరములను భేదించుకొనిపోయిరి. ఈ దాడి హఠాత్తుగా జరుగుటచే జర్మనులు వెళ్లిపోవ మొదలుపెట్టిరి. ఆరునెలలు కష్టపడి జర్మనులు నిర్మించుకొన్న రక్షణశ్రేణులను రష్యాసేనలు ఆక్రమించుకొనెను.

సోవియటు ప్రకటనలు

మాస్కో, మే 9:—

నేటిరాత్రి సోవియటు అధికారులీక్రింది ప్రకటనగావించిరి:—

మే 9 తేదీన, మనసేనలు నవరోసిస్కు ఈశాన్యమున పోరాటం సాగించి, శత్రుదుర్గములను నాశముగావించిరి. కొన్ని ప్రదేశములలో జర్మనులు తిరుగుదాడులుగావించి, తమచేతులనుండి జారిపోయిన స్థావరములను వశపరచుకొన బ్రయత్నించిరి. మనసేనలు తిరుగుదాడుల నన్నిటిని మరలించి శత్రువుకు అపరిమితమైన నష్టమును కలుగజేసెను. ఇతర రంగములలో ముఖ్యమార్పులేమియు జరుగలేదు. నల్లసముద్రములో శత్రువాణాసావయొకటి మన యుద్ధనావలచే ముంచబడెను. మే 8 తేదీతో అంతమగువారములో 930 జర్మను విమానములు నాశము గావింపబడెను. మన విమానములు 285 మాత్రము నష్టమయ్యెను.

శత్రునావల నష్టం

మాస్కో, మే 7:—

నేటిరాత్రి రష్యావారు గావించిన అనుబంధప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు: —

అజాఫ్ సముద్రములో నాల్గు శత్రులాంచీలు, నాల్గు టార్పెడోబోట్లు ముంచివేయబడెను. వానిలో నున్నవారందరు మునిగిపోయిరి. పశ్చిమరంగములో 400 జర్మనులు దండబడిరి. లిక్లాన్‌స్కు ప్రాంతములో సోవియట్లు వశపరచుకొని యుండిన ఒక జనస్థానమును పట్టుకొనవలెనను ఉద్దేశ్యముతో శత్రువు తీవ్రయత్నములు గావించెను శత్రువు రెండు పదాతిదళములతోను, 60 టాంకులతోను, అనేక విమానములతోను అనేక తిరుగుదాడులు గావించెను. శత్రువుల సంఖ్య మన సంఖ్యకంటె ఎక్కువైనను ఈ తిరుగుదాడు లన్నియు మరలింపబడెను. 25 జర్మను టాంకులు, 800 జర్మను సైనికులు నాశము చేయబడిరి బాల్‌కీయా దక్షిణమున రష్యావారు శతఘ్నికలను ప్రయోగించి ఒక జర్మను దళమును నాశముచేసిరి. వాల్‌ఖాఫ్‌రంగములో జర్మనులు మన స్థావరములపై దాడిగావింపబ్రయత్నించిరి. మనవారు మరఫిరంగులు కాల్పగా 50 మంది జర్మనులు హతులైరి తక్కినవారు పారిపోయిరి. లెనిన్‌గ్రాడు రంగములో రష్యను చాటుమాటు సైనికదళములు జర్మనులకు విశేషనష్టము కలిగించిరి

గ్రీసుపై మిత్రమండలి దండయాత్ర

జర్మనుల భయము

ఇస్తంబూల్, మే 9:—

మిత్రమండలివారి దండయాత్ర జరుగుననుభయముచే జర్మనులు గ్రీసుకును వెలుపలి ప్రపంచమునకును సంబంధములేకుండ చేసిరని యిచ్చటికి వార్త వచ్చినది. గ్రీసులో భయంకరమగు ప్రజాపీడనము జరుగుచున్నదనియు, అరెస్టయినవారితో చెరసాలలు నిండియున్నవనియు, అవసరమగుచో గ్రీసును పాడుచెట్టి పోయెదమని జర్మను లనుచున్నారనియు వార్తలో కలదు.

ఉత్తరచీనాలో జపానువైతిరుగుబాటు

చుంకింగు, మే 9: —

టీక్‌సిన్ ప్రాంతములో జపానువారిపై తిరుగబడిన చైనీసు 'కీలుబొమ్మప్రభుత్వములు' టాంకూప్రాంతములో నింకనపోరాటము సాగించుచున్నవని అధికారకీర్త్యా యిచ్చట తెలుపబడినది.

జపానువారు ఆన్‌సియాంగు ప్రవేశించిరి

చైనీసు ప్రభుత్వమువారి క్రిందిప్రకటన గావించుచున్నారు:—

టంగ్‌ట్సింగు సరస్సు దక్షిణతీరమున దిగికాలు నిలువదొక్కుకొన్న జపాను సైనికులు మరలింపబడిరి. యాంగ్‌ట్సీనది దక్షిణమున (ఈనది సరస్సుకు వాయవ్యదిక్కుననున్నది.) పశ్చిమ ముఖముగా జపానువారి పురోగమనము కొంతవరకు సాగినట్లు కనబడుచున్నది. శుక్రవారము సాయంత్రం జపానీస్ సైనికులు ఆన్సియాంగ్ పట్టణము ప్రవేశించిరి.

గ్రీసుపై మిత్రమండలి దండయాత్ర

జర్మనుల భయము

ఇస్తంబూల్, మే 9:—

మిత్రమండలివారి దండయాత్ర జరుగుననుభయముచే జర్మనులు గ్రీసుకును వెలుపలి ప్రపంచమునకును సంబంధములేకుండ చేసిరని యిచ్చటికి వార్త వచ్చినది. గ్రీసులో భయంకరమగు ప్రజాపీడనము జరుగుచున్నదనియు, అరెస్టయినవారితో చెరసాలలు నిండియున్నవనియు, అవసరమగుచో గ్రీసును పాడుచెట్టి పోయెదమని జర్మను లనుచున్నారనియు వార్తలో కలదు.

ఉత్తరచీనాలో జపానువైతిరుగుబాటు

చుంకింగు, మే 9: —

టీక్‌సిన్ ప్రాంతములో జపానువారిపై తిరుగబడిన చైనీసు 'కీలుబొమ్మప్రభుత్వములు' టాంకూప్రాంతములో నింకనపోరాటము సాగించుచున్నవని అధికారకీర్త్యా యిచ్చట తెలుపబడినది.

జపానువారు ఆన్‌సియాంగు ప్రవేశించిరి

చైనీసు ప్రభుత్వమువారి క్రిందిప్రకటన గావించుచున్నారు:—

టంగ్‌ట్సింగు సరస్సు దక్షిణతీరమున దిగికాలు నిలువదొక్కుకొన్న జపాను సైనికులు మరలింపబడిరి. యాంగ్‌ట్సీనది దక్షిణమున (ఈనది సరస్సుకు వాయవ్యదిక్కుననున్నది.) పశ్చిమ ముఖముగా జపానువారి పురోగమనము కొంతవరకు సాగినట్లు కనబడుచున్నది. శుక్రవారము సాయంత్రం జపానీస్ సైనికులు ఆన్సియాంగ్ పట్టణము ప్రవేశించిరి.

ట్యూనీసియా యుద్ధము

అన్నివైపుల మిత్రసేనల పురోగమనం

శత్రుప్రతిఘటనఅంతరించినది

లండను, మే 9:—

ఉత్తరాఫ్రికా మిత్రసేనల ప్రధానకార్యాలయమునుండి యీసెనుహవరుసేనాని యిట్లు ప్రకటించెను:—

ట్యునీసియాలో శత్రువుల కట్టుదిట్టమైన ప్రతిఘటన పూర్తిగా అంతరించిపోయినది. అక్కడక్కడ కొన్నిచోట్ల శత్రుశేషములు చెల్లాచెదరుగా ఉన్నవి.

మిత్రసేనల పురోగమనం

బ్రిటిషు అష్టమసైన్యం యుద్ధరంగమంతటను ముందుకు సాగిపోవుచున్న బ్రిటిషు ప్రథమసైన్యం ట్యూనీసియాకు వాయవ్యంగా ముందుకు పోవుచున్నది. అమెరికను సేనలు బిజర్టాసుండియు మాచూరునుండియు త్రోసికొనివచ్చుచున్నవి. మరికొన్ని బ్రిటిషుసేనలు ట్యూనీసునుంచి దక్షిణంగా బాన్ ద్వీపకల్పపు అగ్రమువరకు పోవుచున్నవి.

బ్రిటిషుసేనలు క్రీటివల్లీకి ఎగువగాపోయి బాన్ అగ్రమువైపుగా అర్ధచంద్రాకారముగా విస్తరించుచున్నవి.

బిజర్టావద్ద శత్రుసేనలు కట్టుదిట్టంగా పోరాడుటలేదు. అచటి శత్రుసేనలను మిత్రసేనలు సంహరించి రూపుమాపుచున్నవి. జర్మనుల 15 వ టాంకుదళములో మిగిలినవారు బ్రిటిషు 7 వ టాంకుదళానికి లొంగిపోయిరి.

హామాంలిఫ్‌వద్దను జాగూనుమధ్యను పోరాటం జరుగుచున్నది.

జర్మను ప్రభుత్వ ప్రకటన

బర్లిను, మే 9:—

జర్మనుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

ట్యూనీసియాలోనున్న జర్మను ఇటాలియను సేనలు బ్రిటిషుసేనలను ప్రతిఘటించి పోరాడెను కాని బ్రిటిషుసేనలు సంఖ్యలో అత్యధికంగా వున్నాయి. ట్యూనిస్‌నగర వీధులలో తీవ్రంగా పోరాటం జరిగెను. అటుపిమ్మట అచటి జర్మనుసేనలు ట్యూనిస్ నగరానికి ఆగ్నేయదిశగా వెనుకకు మరలిపోయెను.

జర్మనుసేనానులు పట్టుకోబడిరి

(1) మేజరు జనరలు డొరోవెజ్ డార్మింగు 15 వ జర్మను టాంకుదళాధిపతి, (2) మేజరు జనరలు వెబరు 334 జర్మను ఉలిజాను సేనాపతి. (3) మేజరు జనరలు మాంటాఫెలు మాంటాఫెలు డివిజనుకు సేనాపతి. (4) జనరలు క్రాజుగారు, (ఫిరంగిదళ సేనాని) మిత్రమండలిచే ఖైదీలుగా పట్టుకోబడిరి.

శత్రువిమానాలు ట్యునీసియాలో లేవు

మే 7 తేదీనుంచి ఇంతవరకు 16 వేల మంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుకోబడిరి. శత్రువిమానాలు ట్యునీసియామీద కన్పించడంలేదు. జర్మను విమానాలన్నియు ట్యునీసియానుండి వెడలిపోయినట్లుగా తోచుచున్నది.

ట్యూనిస్‌కు తూర్పుగానున్న కాప్జేశిని, లాగూలెట్టీనిని మిత్రసేనలు పట్టుకొన్నవి. అందువల్ల ట్యూనిస్‌కు ఉత్తరంగా యుద్ధం సమాప్తమైనట్లే భావించవలెను. ట్యూనిస్ నగరానికి దక్షిణదిశనుమాత్రము శత్రువు లింకను పోరాడుచున్నారు.

బాన్ ద్వీపకల్పంలోనికి జర్మను సేనలు పారిపోవుచున్నవి. ఇచట చేరుచున్న జర్మనులను మిత్రసేనలు అర్ధచంద్రాకారంగా మూడువైపుల ముట్టడించుచున్నవి.

ట్యూనిస్ బిజర్టా రస్తా ఛేదింపబడెను

లండను, మే 9: —

ట్యూనిస్‌నంచి-బిజర్టాకు పోయేరస్తాను అమెరికనుసేనలు ఛేదించెను. బ్రిటిషుసేనలు బాన్ అగ్రమువద్ద అర్ధచంద్రాకారంగా విస్తరించి ఆవరించుచున్నవి.

ఫ్రెంచిసేనలు మోగ్రేనుకు ఇంకా దూరంగా ముందుకుపోయెను. జాగూనుపర్వతములవద్ద జర్మనుసేన లింకను తీవ్రంగా పోరాడుచునే యున్నవి.

నిన్న టెబూర్బాబద్ద నొకచోట 600 టన్నుల బాంబులు మిత్రవిమానాలచే వేయబడెను.

42 శత్రునావలు ముంచబడెను

42 శత్రునావలు రెండురోజులలో సిసిలీ జలసంధిలో ముంచబడెను.

ఖైదీలుగా పట్టుకోబడుచున్న శత్రుసైనికులసంఖ్య గంటగంటకు హెచ్చుచున్నది.

సిసిలీ జలసంధులలో బ్రిటిష్ యుద్ధనావలు

శత్రువులు వెడలిపోకుండ చేయు ప్రయత్నము

లండను, మే 9:—

మధ్యధరాసముద్ర నౌకాదళములోనున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఇరుకుఫాటి సిసిలీ జలసంధులయందలి అక్షరాజ్యముల నావలను నాశముచేయుటకై బ్రిటిషు నౌకాదళము యావచ్ఛక్తులను వినియోగించుచున్నది. టునీసియానుండి వెళ్లు అక్షదేశముల నావలు తేలికపారు బ్రిటిషు యుద్ధనావలనుండి వెలువడు అగ్నివర్షమునెదుర్కొనవలసియుండును. ఇరుకుపాటి జలసంధులలో తేలికపారు నావలు ప్రయాణము చేయుటకు యిప్పుడు వాతావరణము అనుకూలముగానున్నది. బ్రిటిష్‌నావలకు వెరచి అక్షరాజ్యములవారు పెద్దనావలను ఉపయోగింపక తమప్రపీణులను ట్యూనీసియానుండి తీసికొనిపోవుటకై విమానములను, డిస్ట్రాయర్లను మోటార్ టార్పెడోబోట్లను ఉపయోగించుచున్నారు. త్వరగా వెళ్లవలెనన్న అక్షరాజ్యములవారు సిసిలీయందలిమార్గాలవైపు వెళ్లవలెను. ఇచ్చటికి వారు 10 గంటలలో చేరగలరు. కాని అక్షరాజ్యనౌకలు బ్రిటిష్‌నావలకు వెరచి, సాధారణమార్గములలో వెళ్లక, యితర మార్గములలో వెళ్లి సిసిలీ దక్షిణమునున్న సముద్రతీర ప్రాంతములలో సైనికులను దించుచుండవచ్చును.

మిత్రమండలి కార్యాలయ ప్రకటన

ఉత్తర ఆఫ్రికాయందలి మిత్రమండలి కార్యాలయ ప్రకటనలో ఈ క్రిందివిషయములు కలవు:—

గడచిన కొన్నిరాత్రులనుండియు లేలికపాటి బ్రిటిషు యుద్ధనావలు సిసిలీ జలసంధులలోను, ట్యూనిస్ అగాధములోను కేప్ బాన్ పెనన్సులా కావలను చురుగ్గా పనిచేయుచున్నవి. వాతావరణము బాగుగా లేకపోవుటవల్ల ఈ పనులకు చాలా అంతరాయము కలిగెను. సముద్రముపై ప్రయాణముచేయు నావలు కొద్దిగామాత్రమే పృష్టికి గోచరమయ్యెను. శత్రువిమానములు మనవావలపై దాడులు చేసెను గాని మన నావలకుకలిగిన నష్టము అత్యల్పము 9 తేదీ వేకువజామున మన నావలు రెండు శుభ్రధరకపు శత్రువ్యాపారనౌకలను ముంచివేసెను. కేప్‌బాన్ పెనన్సులా తూర్పున నున్న శత్రుస్థావరములపై మన నావలు ఫిరంగులుకాల్చెను. శత్రువుగొప్పసేనలను తీసికొనిపోవ బ్రయత్నించునను సూచన లేమియు ప్రస్తుతము కనబడుటలేదు. ఆఫ్రికావాయవ్యభాగమునున్న మన విమానములు శత్రుస్థావరములపై ప్రచండమగుదాడి గావించి సైనికులకు శకటములకు భూమిమీది విమానములకు విశేషనష్టము కలిగించెను. పాంటలేరియా విమానాశ్రయముపైగూడ గొప్ప దాడి జరిగెను. ఆనాడు 17 శత్రువిమానములు నాశమయ్యెను. ఈ దాడులన్నిటి నుండియు మన విమానములు 12 మాత్రము తిరిగిరాలేదు.

ఖైదీలు 50 వేలు

మే 7 తేదీ నుండి ఇంతవరకు 50 వేల మంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుకోబడిరి.

బిజర్టావద్ద అమెరికనుముట్టడి

బిజర్టావద్ద అమెరికనుసేనల ముట్టడి ఎక్కువగుచున్నది. ఇచట జర్మనులు చాలా పట్టుదలగా పోరాడిరి. నగరవీధులలో పోరాడిరి. ఒక కొండమీదనుంచి జర్మను ఫిరంగులు కాల్పబడుచుండెను. కొండకు కోస్తాకు మధ్యనున్న సన్నని ప్రదేశం మీదుగాఅమెరికనుసేనలుపోవలసియుండెను.

బిజర్టాసరస్సుకు మధ్యధరా సముద్రానికి మధ్య వలయాకారంగా ఒకప్రదేశం కలదు. అచట 2,500 మంది శత్రుసైనికులు తప్పించుకొని పోకుండా బంధింపబడిరి. పోర్టోఫారీసుకు వారు పారిపోయి అచటినుండి వెడలిపోవలెనని యత్నించిరి. కాని అమెరికను బాంబువిమానాలు వారిపై బాంబుల వర్షం కురిపించెను. అమెరికను ఫిరంగులు రోజంతా వారిపై కాల్పబడుచునే యుండెను. మధ్యాహ్నం బిజర్టాలోని విద్యుత్తుసప్లయి యంత్రాగారము బ్రహ్మాండంగా ప్రేలిబద్దలయింది. జర్మనులే అందులో ఒకబాంబును పెట్టి ఆ యంత్రాగారాన్ని ధ్వంసంచేసిరని బిజర్టానగరంలోని ఫ్రెంచివారన్నారు. బిజర్టానగరంలోని కోటలలోను పల్లికు

(2 పేజి చూడుడు)

హాలెండులో మార్షల్‌లా

మే 1 తేదీన అమలులోనికి వచ్చినది

లండను, మే 9:—

హాలెండులో మార్షల్ లా (సైనిక శాసనము) ప్రకటింపబడినట్లు లండను నందలి డచ్చిప్రభుత్వమువారికి తెలియవచ్చినవి.

జవరీజసెలు, లింబర్గు, ఉత్తరహాలెండు, గెల్డర్‌లాండు రాష్ట్రములలో ఏప్రెల్ 30 తేదీనుండి మార్షల్‌లా అమలులోనికి వచ్చునని నెదర్లండ్సులో రీచకమిసారసడా॥ సెస్సు ఇన్‌క్వార్టుగారు ప్రకటించిరి. ఈక్రింది నిబంధనలు జారీచేయబడెను. 5 సరికంటె యెక్కువమంది ఒక్కచోట జేరరాదు, సమ్మెలు, లాకౌట్లు జరుగరాదు. ఈనిబంధనల నల్లంఘించువారును, ఆయుధములు ధరించువారును ప్రజలను రెచ్చగొట్టు కరపత్రములను పంచిపెట్టువారు అధికారులను ప్రతిఘటించువారు మార్షల్ లా కోర్టుచే మరణదండన విధింపబడుదురు.

రాత్రి 8 గం నుండి ఉ॥ 6 గం వరకు కర్‌ఫ్యూ ఉత్తరువు అమలుచేయబడినది. కాఫీహోటళ్ళలో మద్య విక్రయము నిషేధింపబడినది.

దేశమంతట అమలు

మే 1 తేదీన ఈ నిబంధనలు దేశమంతట అమలులోనికి వచ్చును. ఈ శాసనములను అమలుచేయుటకు డా॥ విమ్మరుగారు స్పెషల్ డిప్యుటీగా నియమింపబడిరి.

నెదర్లెండ్సు నందలి ప్రతిరాష్ట్రమునకు డా॥ విమ్మర్‌గారు డిప్యుటీలను నియమించియున్నాడు.

హాలెండు జర్మనీవారి కాలనీయైనది

వాషింగ్‌టన్, మే 9:—

అమెరికా సం॥రాల వారి ఆర్థిక యుద్ధ బోర్డువారు ప్రకటించిన నివేదికలో ఈ క్రింది విషయములు కలవు: —

1940 సం॥మే 10 తేదిన జర్మనీవారు హాలెండును జయించి, తదాదిగా గైకొన్న చర్యలవల్ల హాలెండు నాజీల కాలనీయైనది. పశువులను జర్మనీ తోలుకొనిపోవుటవల్లను, గ్రాసము లేకుండ చేయుటవల్లను పశువుల సంఖ్య సగమైనది. కోళ్లు మున్నగు పక్షుల సంఖ్య 280 లక్షలనుండి 30 లక్షలకు తగ్గినది. కూరగాయలలో సగముకంటె యెక్కువే జర్మనీవారు తీసికొనిపోవుచున్నారు. యుద్ధమునకు పూర్వము నిలువయుండిన పొగాకులో చాలభాగము తీసికొనిపోయిరి. ఆక్రమణఖర్చులకై ప్రతిసంవత్సరము 160 కోట్ల గిల్డరులు కప్పముపుచ్చుకొనుటమాత్రమే గాక, నెదర్లెండ్సు బ్యాంకు చెలామణి చేయునోట్లలో 2/3 భాగమునకు సరిపోవు మొత్తమునకు జర్మను ప్రభుత్వ హామీపత్రముల నమ్ముచున్నారు. మునిసిపాలిటీలపై విధించు జరిమానాలూ లక్షముగా గూడవారికి చాలా ధనము చేకూరుచున్నది. జర్మను పరిశ్రమలలో విస్తారభాగము జర్మనుల అధీనమునందున్నవి. హాలెండులో గల మోటారు నావలు, రైలుబండ్లు మున్నగువానిలో సగభాగమును జర్మనులు తమవశము గావించుకొనిరి. 35 లక్షల డచ్చిప్రజలు జర్మనీలోను, ఇంకా 37 వేలమంది ఫ్రాంసునందలి జర్మను దుర్గములలోను పనిచేయుచున్నారు. నిర్బంధసేవకై 2 లక్షల 50 వేలమంది డచ్చి స్త్రీలను, జర్మనీకి పంప మనుష్యబలమును చేకూర్చుటకై నియంతగా నియమింపబడిన సాఫ్‌సెల్‌గారును, డచ్చి క్విస్లింగు ముసర్దుగారును సంకల్పించుచున్నారు.

కేప్‌వర్డీ ద్వీపముల ఆక్రమణ

పోర్చుగలంతో అమెరికా రాయబారము

లండను, మే 9:—

కేప్‌వర్డీ ద్వీపములను తాత్కాలికముగా నాక్రమించుకొనుటకై అమెరికా సం॥రా॥ ప్రభుత్వమువారు పోర్చుగలుతో రాయబారములు జరుపుచున్నారనియు, ఈ ద్వీపములు బ్రేజులుసైనికులచే నాక్రమింపబడునని యు పారిస్ రేడియో తెలిపెను.

సరిహద్దురాష్ట్రంలో భూకంపం

పెషావరు, మే 8:—

నిన్నరాత్రి 2 గంటలప్పుడు సరిహద్దు రాష్ట్రంలో పెషావరునగరంలో భూకంపం కలిగింది. అది అంత ప్రబలమైనది కాదు. దానివల్ల ఏవిధమైన నష్టమూకూడా కలగలేదు.

వారసత్వపుబిల్లు

స్త్రీలకుండవలసిన హక్కులు

సర్ బి. యస్. మిత్తరుగారిప్రసంగం

ఢిల్లీ, మే 9:—

నేడు ఢిల్లీ రాష్ట్రీయ మహిళా సంఘమువారు ఢిల్లీ పురమందిరంలో బహిరంగసభను జరిపారు. పురమందిరం పూర్తిగా ప్రజలతో నిండిపోయింది. మరణశాసనం వ్రాయకుండా చనిపోయిన హిందువుని ఆస్తి వారసత్వం బిల్లునుగురించి యీ సభలో ఇండియా ప్రభుత్వం అడ్వకేటు జనరలు సర్ బి.ఎల్. మిత్తరుగారు ఈక్రిందివిధంగా ఉపన్యసించారు.—

ఈ బిల్లువిషయంలో ప్రజలకు అధికమైన వుత్సాహమును కలిగించవలసినకాలం యిదివరకే గతించిపోయింది దేశంలో ఆలోచనశక్తిగలవారందరున్ను యీబిల్లుయొక్క అవకాశమును లక్షణమును పూర్తిగా తెలుసుకోవడం వీరికి ముఖ్యకర్తవ్యమే. హిందూ స్మృతి (లా) వక్రబ్రహ్మాండమైన భవనం వంటిది దీనికి కొన్నిశతాబ్దాలకు పూర్వం యెన్నడు యెవరు మరమత్తుచేశారోగాని దరిమిలాను దీనిని అందరున్నూ కూడా పూర్తిగా విస్మరించారు. అందువల్ల యిది శిథిలావస్థలో వుంది. దీనిలో మిక్కిలి చిన్నదైన ఒకభాగానికి మాత్రమే మరామత్తు చేయడానికి సర్ సుల్తాను అహమదుగారు భారత అసెంబ్లీలో యీ బిల్లును వుపపాదించారు. గనక దాని అవకాశం మిక్కిలి స్వల్పతమంగానే వుంది కుటుంబ యజమానికి స్వంతమైన ప్రత్యేక ఆస్తిని అనగా అతడుదానిని అమ్మడానికిన్నీ, ఇతరులకు దానం చేయడానికిన్నీ, అతనికి పూర్తియైన హక్కుగల ఆస్తియొక్క వారసత్వం హక్కునుగురించి మాత్రమే యీ బిల్లులో వున్నది. ప్రాచీన హిందూ స్మృతులలో వారసత్వం విషయంలో హిందూస్త్రీల కెటువంటి అనర్హతలు న్నవి లేనేలేవు. గాని వీటికి దరిమిలాను చేయబడిన వ్యాఖ్యానాలవల్ల హిందూస్త్రీలకు చాలా అనర్హతలు యేర్పడ్డాయి. వీటిని తొలగించడమే యీ బిల్లు యొక్క ప్రధానాశయం.

స్త్రీలకుకూడా అన్నిహక్కులను యిస్తూ వుండాలి

ఇప్పుడుకూడా స్త్రీలకు వారసత్వపు హక్కువుంది గాని వారికి దాన విక్రయాధికారంలేదు. వారు బ్రతికివున్నంతకాలం ఆ ఆస్తిని తమస్వాధీనంలో వుంచుకోడానికిన్ని దాని ఫలసాయమును అనుభవించడానికిన్ని మాత్రమే వారికి హక్కువుంది. పురుషులకు అన్నిహక్కులూకూడా వున్నాయి గనక స్త్రీలకుకూడా దాన విక్రయాదులైన అన్ని హక్కులను సమకూర్చడానికే యీ బిల్లును వుపపాదించారు.

(2) కొన్నిపరిస్థితులలో వారసులైన పురుషులతో సమానమైనస్థితి స్త్రీలకుకూడా కలగాలి.

(3) హిందూ స్మృతిమీద చాలా వ్యాఖ్యానాలువున్నాయి. ఈవ్యాఖ్యానాలు పరస్పర విరుద్ధంగాకూడావున్నాయి. అందువల్ల ఇప్పుడు వేరువేరు రాష్ట్రాలలో వారసత్వపు హక్కులు వేరు వేరు రీతులుగా వున్నాయి. వీటినన్నిటిని తొలగించవలెను. వారసత్వపు హక్కులు అన్నిరాష్ట్రాలలోనుకూడావక్క రీతిగానే వుండవలెను. అని మిత్రగారన్నారు.

హిందూస్మృతి పునర్విమర్శకసంఘం

ఈ బిల్లు ఆమోదించబడ్డాకూడా హిందూ స్మృతిలో యిప్పుడేర్పడిన లోపాలన్నీ పూర్తిగా తొలగవు. ఈపనిని పూర్తిచేయడానికి హిందూస్మృతి పునర్విమర్శక సంఘమును మళ్లీ యేర్పరుస్తారని తాను ఆశిస్తున్నానని సర్ బి. యల్. మిత్తరుగారు తమ వుపన్యాసమును ముగిస్తూ చెప్పారు.

సర్ సుల్తాను అహమదుగారి వుద్దేశం

భారత అసెంబ్లీలో యీబిల్లుమీద సభ్యులు చేసినవిమర్శలకన్నిటికిన్ని తాను సరియైన జవాబు చెబుతాననిన్నీ యీ బిల్లు ఆమోదించబడడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తాననిన్నీ యిది ఆమోదించబడితే స్త్రీలు ఆశిస్తున్న ఫలితం పూర్తిగా కలుగుతుందనిన్నీ రాజప్రతినిధి కార్యసంఘంలో లా మెంబరుగావున్న సర్ సుల్తాను అహమదుగారు యీ సభలో దెప్పారు.

హిందు మహాసభ

స్థాయిసంఘం తీర్మానాలు

ఢిల్లీ, మే 9:—

చిన్నచిన్న హిందూ సంస్థానాలను వాటికి చేరువగావున్న పెద్ద పెద్ద ముస్లిం సంస్థానాలలో చేర్చగూడదు. జునీగడులోను రాంపూరులోన్ను ముస్లిం నవాబులే సంస్థానాధిపతులుగా వున్నారు గనక వీటికి చేరువగా వున్న చిన్న చిన్న హిందూ సంస్థానాలను యీ రెండు ముస్లింసంస్థానాలలోను యెంతమాత్రం చేర్చగూడదు. జులీగడు సంస్థానంలో ముస్లిము 100 కి 8 మంది కంటె హెచ్చుగాలేరు. కాని వారికి యీ సంస్థానంలో 100 కి 50 వంతున ప్రభుత్వోద్యోగాల నిస్తున్నారు. చిన్న చిన్న హిందూ సంస్థానాలను వాటికి చేరువగావున్న పెద్ద పెద్ద హిందూ సంస్థానాలలోనే చేరుస్తానని తానిదివరకు చేసిన వాగ్దానం ప్రకారం రాజప్రతినిధిని (క్రాను రిప్రజెంటేటివు) వీటిని పెద్దపెద్ద హిందూ సంస్థానాలలోనే రాజప్రతినిధి చేర్చవలెను గాని చిన్న హిందూసంస్థానాలను పెద్ద ముస్లింసంస్థానాలలో యెంతమాత్రం చేర్చగూడదు అనే తీర్మానం యీవాళ ఢిల్లీలో వి. డి. సావర్కరుగారి అధ్యక్షతకింద జరిగిన భారత హిందూమహాసభ స్థాయి సంఘసమావేశంలో ఆమోదించబడెను.

దక్షిణాఫ్రికాలో భారతీయులకు ప్రతికూలమైనచట్టం

దక్షిణాఫ్రికాదొరతనం వారక్కడిభారతీయులకు ప్రతికూలమైన చట్టంచేశారు గనక యిండియా దొరతనంవారు వెంటనే దీనికి ప్రతిక్రియను చేయవలెను. అక్కడవున్న ఇండియా హైకమీషనరు వెంటనే ఇండియాకు రావలెనని ఇండియా దొరతనంవారతనికి వ్రాయవలెను. ఇండియానుంచి యిదివరకు దక్షిణాఫ్రికాకు ఇండియా దొరతనంవారు ఆహారపదార్థాలను జనపనారను పంపుతున్నారు. వీటిని పంపించడం నిలిపివేయవలెను అని ఇండియా దొరతనంవారిని కోరుతూ సభవారు మరి ఒక తీర్మానమునుచేశారు.

మహేశ్వరదయాళుగారిమీద చర్య

రాజా మహేశ్వరదయాళు నేటుగారు భారత హిందూమహాసభ అధ్యక్షుని విషయంలోను సభవారి నిర్ణయాల విషయంలోను అసత్యకల్పనలను చేస్తున్నారు. గనక యిందుకు సమాధానం చెప్పవలసిందని రాజాగారిని కోరడానికిన్ని సంతృప్తికరమైన సమాధానం యియ్యకపోతే వారిమీద చర్య జరపడానికిన్ని సావర్కరుగారికి అధికారమును యిస్తూ సభలో మరొక తీర్మానం చేయబడెను.

ఇండియానా

నిజముగా గొప్పరకము రిస్టువాచి. 20 మైక్రోనుల రోల్డుగోల్డు కేసు. 10 సంవత్సరములు గ్యారంటీ 15 జూయల్సు అమర్చబడిన స్విస్ లివర్ మూమెంటు.



రు. 75

ప్రశస్తమైన ఈ గడియారము అన్నివిధాల మంచి నమ్మకంతో యివ్వగలము.

Orr & Sons Ltd

MADRAS. OOTACAMUND, RANGOON.

POST BOX No 317 MADRAS.

సీసా 1 కి 1 రూపాయి.

అమ్మకము

20 B. H. P. రస్టన్ హర్నస్లీ ఆయిల్ ఇంజను - (స్టవు) 'యల్' క్లాసు మంచి ఆర్డరులో ఉన్నది.

నెం. 2 ధాన్యము హుల్లరు - అమ్మకమునకు సిద్ధముగా యున్నది.

రవిప్రెస్, కాకినాడ

కావలెను

వివిధ పైజులలో మంచిస్థితిలోవున్న కర్రుగేటెడ్ (కొద్దికాలం మాత్రమే వాడినవి) సంకులేకులు కావలెను. మరియు ఇనప గర్డర్లు, ట్రపెస్సు, ఆంగ్లర్సు, కూడ కావలెను. వెంటనే ధరలను తెలుపుచు వ్రాసుకొనుడు.

ఐ. రామశాస్త్రి, గుంటూరు

వేలము

బందరు మ్యునిసిపాలిటి

స్టీం బాయిలరు సంబంధమయిన ట్యూబులు, గేజిగ్లాసులు, మొదలయిన స్పేరు సామానులు 23-5-43 తేదిని ఉదయం 9 గంటలకు బందరు మ్యునిసిపలు వాటరు వర్క్సు ఆవరణలో వేలము వేయబడును.

(సం) పి. యస్. వాసుదేవన్,
కమిషనరు.

ప్రకటనలు

శ్రీ ద్వారకా తిరుమల వెంకటాచల స్వామివారి వైశాఖ కళ్యాణ మహోత్సవములు

తి 16-5-43 తేదీ లగాయతు 22-5-43 తేదీ ఆఖరు వరకు యీ క్రింద తెలియచేసిన ప్రోగ్రాం ప్రకారం జరిపించబడును.

16-5-43 ధ్వజారోహణం
17-5-43 గజవాహన వుత్సవం
18-5-43 వెండి శేషవాహనవుత్సవం
19-5-43 శ్రీ స్వామివారికళ్యాణం - వెండి గరుడవాహన వుత్సవం
20-5-43 రథవుత్సవం
21-5-43 చక్రవారి
22-5-43 శ్రీ పుష్పయాగోత్సవం

లంక లక్ష్మణస్వామి, బి. ఏ.
మేనేజరు, డి. టి. దేవస్థానం,
దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

EDUCATIONAL

శ్రీ వేంకటేశ్వర సంస్కృత పాఠశాల తిరుపతి

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1943 జూలై 4-వ తేదీని తెలుపబడును - శిరోమణికి అద్వైత వేదాంతము, న్యాయము, వ్యాకరణము, సాహిత్యమును బోధింపబడుచున్నవి. ద్వైత విశిష్టాద్వైతములు బోధించుటకు నేర్పాట్లు చేయబడుచున్నవి. విద్యానుకు 7-B- నియమమునుసరించి, యాంధ్రము బోధింపబడుచున్నది. తెలుగు ఎంట్రన్సు పరీక్షకు కూడ పాఠములు చెప్పబడుచున్నవి. తెనుగుతో స్కూలుఫైనలు పూర్తిచేసినవారు కాని, ఆంధ్ర పంచకావ్యములను చదివినవారు కాని ఎంట్రన్సు కక్ష్యలో చేర్చుకొనబడుదురు. అర్హులైన బీద విద్యార్థులకు భోజన వసతి లేర్పాటు చేయబడును. కళాశాలలో ప్రవేశింప గోరువారు కళాశాలాధ్యక్షులు నుండి దరఖాస్తు ఫారములను తెప్పించుకొని జూన్ నెల 10 తేదీ లోపుగా దరఖాస్తులను వారికి పంపవలయును. ఆలస్యముగా వచ్చిన దరఖాస్తులు మంజూరు చేయబడవు.

తిరుపతి, 7-5-43. } బి.వి. శ్రీహరిరావునాయుడు, కమిషనరు.

తిరుమల తిరుపతి దేవస్థానములు

వివాహ జీవితము

కోల్పోయిన ధాతుపుష్టిని తిరిగి సంపాదించుకొనాలని, ప్రతి మానవునకు, సృష్టి ఆరంభం నుంచి కోర్కె మెండుగానున్నది. శరీరముయొక్క అంగములకు నిగ్రహశక్తినిచ్చుటకు, "స్పెషల్ నిక్సాల్" ముఖ్యమైనది. ఆది మనస్సుకు, నరాలకు, రక్తనాళాలకు పటుత్వాన్ని కలిగించి, దేహదారుఢ్యతను, శక్తిని వృద్ధిచేసి, జీర్ణశక్తినిచ్చి, మూత్రపిండాలకు బలం చేకూర్చును.

జల పెద్దసైజు రు. 50/- చిన్నసైజు రు. 12/8

పోలిడిస్ట్రిబ్యూటర్లు:- నెం. 3.

NASH & MLLIS,
(9) PROSPECT CHAMAERS
Annexe Fort, Bombay.

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ శు॥ సప్తమి 1943 సం॥ మే 11 మంగళవారం

మం॥ సూ రా 12-34 పుష్య మ 3-35 సూర్యాస్తమయం తె 5-49 కు.

శు॥ అష్టమి మే 12 బుధవారం

బు॥ అ రా 2-30 ఆశ్లే సా 6-9 శేషం సర్వం ఉ 7-32 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ వైశాఖ శు॥ షష్ఠి
సోమవారము

ఆర్థిక దురాక్రమణ

ఒక దేశము మరొక దేశమును సైనికబలంతో బెదరించి ఆక్రమించుటనే, ఇంతవరకు "దురాక్రమణ" అని వ్యవహరించుచున్నారు. అమెరికాప్రభుత్వ సహాయ కార్యదర్శి సమ్నరు వెల్సుగారు మొన్న టూలెడోలో ప్రసంగిస్తూ దురాక్రమణ అనున దిది యొక్కటియే గాదనీ, ప్రపంచమునందలి దేశములు పరస్పరం అనుసరించుచున్న ఆర్థిక విధానాలలో గూడ, కొన్ని ఇట్టి దురాక్రమణ క్రిందకే వచ్చునని ప్రకటించారు. ఈ సందర్భములో బ్రిటిషు ప్రభుత్వం అనుసరించుచున్న "ఇంపీరియల్ ప్రిఫరెన్స" ఆర్థిక దురాక్రమణక్రిందకే వచ్చునని వెల్సుగారి అభిప్రాయం. అమెరికా కూడ ఇట్టి దురాక్రమణకు దొరకొని యుండక పోలేదని వెల్సుగారు రంగీకరిస్తున్నారు. ఇతర దేశములనుండి దిగుమతులను నిరోధించుటకు అమెరికా విధించుచున్న సుంకములు, తమ ఎగుమతులపై తక్కువ సుంకములకొరకు కితరదేశములతో గావించుకొనిన ఒడంబడికలు గూడ ఇట్టి దురాక్రమణల క్రిందకే వచ్చునని బహుశా వెల్సుగారి గుర్తించి యుండవలెను.

ఈ ఆర్థికదురాక్రమణలు, రెండు విధములగు ఉద్దేశములచే ప్రేరేపింపబడుచున్నవని వెల్సుగారు నిర్వచించారు. అందులో మొదటిది లాభముల సంపాదించవలెనను వాంఛచే ప్రేరేపింపబడినది. పరరాజ్యములపై ఆధిపత్యమును సంపాదించుకొనవలెనను 'దురాశ'చే ప్రేరేపింపబడిన దురాక్రమణ రెండవది. ఈ రెంటికి గల భేదము చాలా ముఖ్యమైనదని వెల్సుగారి అభిప్రాయం. నిజంగా ఇట్టి భేదం వుండవచ్చు, కాని ఈ దురాక్రమణలకు గురియైన దేశాల విషయంలో ఫలితం మాత్రం ఒకటే. ఈ దురాక్రమణ వలన ఆ దేశములు మొదట, ఆర్థికంగాను పారిశ్రామికంగాను, దాస్యబంధాలలో చిక్కుకొని పోవును. పిమ్మట అదియే రాజకీయ దాస్యమునకు త్రోవతీయును. వాణిజ్యలాభాల కొరకు మాత్రమే మొదట దురాక్రమణ సాగించినా ఆ లాభాలను సంరక్షించుకొనుటకు సైనికబలము నుపయోగించుటకు సిద్ధపడిన నిదర్శనములు అమెరికా చరిత్రలో నూ బ్రిటను చరిత్రలోనూ ఎన్ని లేవు! పశ్చిమార్ధగోళంలో పడమటి ఇండియా దీవులు, సెంట్రలు అమెరికా రాష్ట్రములు, పూర్వార్ధ గోళంలో చైనా - ఇండియా మొదలగు దేశములు ఇందుకు నిదర్శనాలు గావా! ఇట్టిస్థితిలో, ఒక విధ మగు దురాక్రమణ తక్కువ ఆక్షేపణీయమైనదని గాని, రెండవది ఎక్కువ ఆక్షేపణీయమైనదని గాని తలంచుట అవివేకముగాదా!

అమెరికా బ్రిటనులు ఇట్టి ఆర్థిక దురాక్రమణల దుష్చరితములను గుర్తించి అట్టి విధానమును విరమించుకొని, పరస్పర సహకార పూరిత మగు విధానము ననుసరించుట కిపుడు నిశ్చయించుకొనెనని వెల్సుగారు నుడివిరి. కాని ఈ మార్పును గురించి ఇతర దేశములు గూడ సంతసింప గల్గుటకుగాను, వెల్సుగారింకను కొన్ని వివరముల దెలిపిన బాగుండెడిది. ఈ సహకారమే యే దేశముల మధ్య? బ్రిటిషు ప్రభుత్వము తన ఇంపీరియల్ ప్రిఫరెన్సును, అమెరికా తన ప్రత్యేకపు వర్తకపు ఒడంబడికలను వదలుకొనుట మాత్రమే ఈ సంస్కరణ యొక్క ఫలితమైనయెడల - ఇతర దేశములు సంబంధించి నంతవరకు- ఈ ఆర్థిక దురాక్రమణ ఆపదయు తొలగినటులు గాదు. ఈ సహకారమును - ఆ రెండు దేశములును కలసి తమ తమ పలుకుబడియందున్న దేశముల లో వాణిజ్యపు హక్కులను, ఆర్థిక లాభములను సమష్టిగ ననుభవించుటకు మాత్రమే ఉపయోగించును. ఆ దేశములపై ఇంతకాలముగ సాగుచున్న "ఆర్థిక దురాక్రమణ" అటులనే యుండును. ఆ దేశములు గూడ తమ పరిశ్రమలను అభివృద్ధిపరచుకొని, తమ ప్రయోజనముల కాపాడుకొనుట కవసరగు ఆర్థిక విధానములను నిర్ణయించి అమలు జరుపుకొన గలుగువరకు- అనగా ఇండియావంటి పాలిత దేశములను రాజకీయస్వాతంత్ర్యం లభించువరకు - ఆ దురాక్రమణ తొలగదు. అట్టి చిహ్నము లెక్కడను కనుపించుటలేదు. అట్టి స్థితిలో ఆంగ్లో-అమెరికను "సహకారము" నను గాంచి - విపరీతముగ విజృంభించుచున్న తమ పరిశ్రమలకు కొత్త మార్కెటులు లభించునని-సమ్నరు వెల్సుగారు సంతసింపవచ్చును. కాని దీనివలన 'దురాక్రమణలు' తొలగి వివిధ దేశములకు "సహకార" భావ మేర్పడు నని గాని, ప్రపంచమున శాంతి నెలకొననునని గాని నుడువుట కంటె అతిశయోక్తి యుండదు.

అన్వేషణ

క్రీస్తుశకం 1858 సంవత్సరం లగాయతు ఈనాటివరకు 17 మంది రాజప్రతినిధులు భారత దేశాన్ని పరిపాలించారు. లిన్‌లిత్‌గో ప్రభువు పద్దెనిమిదో వాడు. ఈతనికి ముందు నియమించబడిన రాజప్రతినిధు లెవ్వరు గాని ఇంత దీర్ఘకాలం ఈ పదవిలో వుండలేదు. లిన్‌లిత్‌గో ప్రభువు వుద్యోగం ఇప్పటికి మూడు సార్లు హెచ్చింపబడింది. వచ్చే అక్టోబరు మాసంతో మూడో టరం కూడా ముగుస్తుంది. నాలుగో దఫా తిరిగి వీరినే రాజప్రతినిధిగా నియమించరనీ, కొత్తవారి నెవరినో అన్వేషిస్తున్నారని వింటున్నాం.

ఇప్పటికి రెండు సంవత్సరాలుగా ఈ అన్వేషణ సాగుతూనే వున్నది గాని, చర్చిల్‌గారి మనసుకు నచ్చిన వారొక్కరూ కన్పించినట్లులేదు. చివరకు ఎవ్వరిని వరించబోతున్నారో చెప్పలేం గాని ఇప్పటికి చర్చిల్ గారి స్వయంవరంలో సూచించబడిన ప్రముఖులు: లార్డ్ క్రాన్‌బోరన్, లార్డ్ స్వింటన్, సర్ శామ్యుల్ హోర్, సర్ జాన్ ఆండర్సన్, సర్ ఆర్చిబాల్డ్ సింక్లెయిర్, సర్ రాజర్ లమ్లీ, మేజర్ అట్లీ, ఫీల్డ్‌మార్షల్ వేవెల్, డఫ్‌కూపర్ ఇత్యాదులున్నారు. వీరిలో అట్లీ, ఆండర్సన్, సింక్లెయర్‌గార్లు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రులుగా వుండి చర్చిల్‌గారికి విశేషం తోడ్పడుతున్న వారవటంచేత వీరి నియామకం సందేహాస్పదమే. అంతేగాక సింక్లెయిర్‌గారు గత సంవత్సరమే ఈ పదవిని నిరాకరించినట్లు కూడా తెలుస్తుంది. డఫ్‌కూపర్ చర్చిల్‌గారికి కడుకూర్చువాడైనప్పటికీ బ్రిటిషు మంత్రిగా వుండి ఇదివరలో అతడు ప్రజానురాగాన్ని పొందలేకపోయినాడు. అందుచేత అతని నియామకం కూడా అనుమానమే. భారత సర్వసేనాని ఫీల్డు మార్షల్ వేవెల్‌గారు రణవ్యాపారనిర్వహణ మేగాక పరిపాలనాదక్షతకూడా కలవాడని ప్రతీతి. కాని, యుద్ధం ఇంకా సగపడ ముగియని ఈస్థితిలో వేవెల్‌గారిని సైన్యాధిపత్యంనించి తొలగించి రాజకార్యాలు వారికి అప్పజెప్పడం అసంభవం. సర్ శామ్యుల్ హోరుగా రిదివరలో భారతకార్యదర్శిగా పనిజేసి అనుభవం కలిగినవారే. ప్రస్తుతం ఏదైనా కొత్త వుద్యోగానికి సిద్ధంగా వున్నట్టు కూడా విలేఖరులు తెలుపుతున్నారు. కాని, వీరు మాడ్రిడులో బ్రిటిషు మంత్రిగా వుండి స్పెయినును యుద్ధంలోకి దిగకుండా ఇంతకాలం నుంచి తటస్థంగా వుంచగలిగారు. కాబట్టి ఈ క్లిష్టసమయంలో ఇతణ్ణి స్థానంనుంచి మార్చటం అంతే సమంజసం కాకపోవచ్చు. సర్ రాజర్ లమ్లీగారు బొంబాయి గవర్నరుగా వుండి కాంగ్రెసు మంత్రుల హయాంలో కాస్త మంచి పేరు సంపాదించుకున్నవారే గాని, బహుశా ఈ యోగ్యతే వారి నీపదవికి అనర్హులుగా చెయ్యవచ్చు. ఇక లార్డ్ క్రాన్‌బోరన్, లార్డ్ స్వింటన్ గార్లల్లో క్రాన్ బోరన్ ప్రభువు అస్వస్థత కారణంగా ఈ పదవి అంగీకరించడని తెలుస్తుంది. చివరకు మిగిలేది స్వింటన్ ప్రభువు. భారత దేశ వ్యవహారానుభవ ఈయనగారికి ఇంతవరకేమీ లేనప్పటికీ కాలనీల కార్యదర్శిగా నూ, విమానశాఖా మంత్రిగానూ, ఇంకా అనేకహోదాల్లో పరిపాలనానుభవం కలిగినవాడు. అంతేగాక కన్సర్వేటివుల పంథాలోనివాడు. మరొకవిశేషంకూడాను. 1935 -38 సంవత్సరాల్లో స్వింటనుప్రభువు బ్రిటనులో విమానశాఖామంత్రిగావుండి ప్రజల వొత్తిడిని పడలేక వుద్యోగం విరమించుకున్నాడు. ఇంగ్లండుయొక్క ఆయుధబలాన్ని అభివృద్ధిచేయనందుకు బాల్డ్విన్, ఛేంబర్లేను మంత్రివర్గాలను దూయబట్టిన చర్చిల్‌గారు స్వింటన్ ప్రభువు మాత్రం నిందార్హుడు కాడనిమన్నిస్తూ మాట్లాడారు. చర్చిల్ గారి ఈ మన్ననకు కృతజ్ఞతగా స్వింటన్ ప్రభు విప్పుడీ రాజప్రతినిధి పదవిని అంగీకరించ వచ్చునని ఒక విలేఖరి సూచిస్తున్నాడు.

లిన్‌లిత్‌గో ప్రభువు స్థానానికి కొత్త రాజప్రతినిధి ఇప్పటికే నిర్ణయింపబడినాడనీ, కాని అతనిపేరు మాత్రం రహస్యంగా ఉంచబడిందనీ, పేరు ప్రకటించినప్పుడు గొప్ప ఆశ్చర్యంగా వుండబోతుందనీ, లండను 'డెయిలి స్కెచ్' పత్రిక వ్రాసింది. యుద్ధమంత్రివర్గంలోంచి తొలిగిపోయింది మొదలు, ఇన్నాళ్లకు శలవుగా ఈ మధ్యనే తొలిసారి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు తిరిగి ఇండియాను గురించి మాట్లాడారు. రాజప్రతినిధి స్థానానికి క్రిప్సుగారి నియామకం కంటె గొప్ప ఆశ్చర్యం ఏముంటుంది? అని సోషల్ రిఫార్మర్ పత్రిక అంటున్నది. నిజమే; అంతకంటే ఆశ్చర్యం వుండబోదు. కాని, క్రిప్సుగారిని నియమించటం అంటూ వస్తే, బ్రిటిషు ప్రభుత్వం భారత ప్రజాపతినిధులతో తిరిగి రాయబారాలు పునరుద్ధరించటానికి వుద్దేశిస్తున్నదను కోవాలి. అయితే, ప్రస్తుత పరిస్థితులుగాని, బ్రిటిషుప్రభుత్వవైఖరి గాని ఈ అశ కెంత మాత్రం అవకాశ మివ్వడంలేదు. ఆ వైఖరి మారనంతవరకూ రాజప్రతినిధి రాముడైనా వొకటే, రావణుడైనా వొకటే.

క్రిమినలు కోర్టుల ఆర్డినెన్సు

ఫెడరలుకోర్టులో అప్పీలు

న్యూఢిల్లీ, మే 10:—

స్పెషలు క్రిమినలుకోర్టుల ఆర్డినెన్సులో 5,10,14,16 సెక్షనులు శాస్త్ర విరుద్ధమైనవని కలకత్తా హైకోర్టువారు నెప్పిన తీర్పు మీద, ప్రభుత్వంవారు ఫెడరలుకోర్టులో నేడు అప్పీలు దాఖలుచేసిరి.

అహమదాబాదులో కాల్పులు

అహమదాబాదు, మే 9:—

అహమదాబాదులో యీ వారం (9) పూరేగింపులు జరిగాయి. వకపీఠిలో ప్రజలు పోలీసువారిమీద రాళ్లను విసరారు. ఖాడీకు పోలీసుస్టేషనువద్ద పోలీసువారు తుపాకులను కాల్చారు. ప్రజలలో వకనికి గాయాలు తగిలాయి. మరిరెండు వీధులలో పోలీసువారు ప్రజలమీద లాఠీచార్జి చేశారు. ఆరుగురిని అరెస్టుచేశారు.

స్టాండర్డు క్లాతుసభ

ఢిల్లీ, మే 8.—

స్టాండర్డుక్లాతును గురించి ఆలోచించడానికి యిండియా దొరతనంవారు కొత్తగా యేర్పరచిన యిండస్ట్రీ సిబిలుసప్లయిల శాఖవారు ఢిల్లీలో యీనెల 24 వ తేదీని సభను జరుపుతారు.

కాళీపట్నం స్కీము

మదరాసు, మే 10:—

సస్యాభివృద్ధి కార్యక్రమాన్ననుసరించి పశ్చిమ గోదావరి జిల్లాలో కాళీపట్నం స్కీముకు రూ 23,383/- ప్రభుత్వం మంజూరుచేశారు.

బొంబాయి విశ్వవిద్యాలయం పి. హెచ్. డి. డిగ్రీ కోసే ఆంధ్ర విశ్వవిద్యాలయం బి. యస్. సి. (ఆనర్సు) పట్టభద్రులు యం. యస్. సి. లాంగ్వేజి టెస్టు ఖైంచి లేక జర్మనులలో పరీక్షనివ్వ పనిలేదని బొంబాయి విశ్వవిద్యాలయంవారు ఒప్పుకొన్నారని ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రారు వ్రాస్తున్నారు.

సర్ టి. ఇ వెంకట్రామనుగారు చెరుకుగడ పండించే వాళ్లకు సుగర్ ఫ్యాక్టరీ యజమానులకు ప్రభుత్వశాఖకు సమాచార నీకరణకు ప్రశ్నావళిని పంపారు. $1\frac{1}{2}$ సం॥ లో ఈపరిశ్రమలో భారతదేశం స్వయంపోషకమే గాక హెచ్చు ఉత్పత్తిని గూడా గాంచిన దన్నారు.

ట్యునీషియా యుద్ధం

(1-వ పేజి తరువాయి)

భవనములలోను జర్మనులు కొన్ని బాంబులు పెట్టిరి. అవి నిర్ణీతవేళకు పేలగలవు-- అక్కడక్కడ జర్మనులు మరఫిరంగులను దాచియుంచి చెట్లచాటున వాటిని దాచియుంచిరి.

బిజర్టానగరంలో జనసంఖ్య మామూలు కాలంలో 40 వేలు; కాని యిప్పుడు కొలది మందిమాత్రమే నగరంలోఉన్నారు. చాలా మంది నేలసొరంగములలో దాగియున్నారు. బిజర్టాప్రజలు చాలామంది ఫ్రెంచివారికి ఇతర పౌరులకూళ్లకు పారిపోయిరి.

ట్యూనిసనగర ముట్టడి

బ్రిటిషువారి 7 వ టాంకుదళము ట్యూనిస్‌నగరమును పశ్చిమదిశకుండి ముట్టడించుచున్నది. ట్యూనిస్ నగరాన్ని ముట్టడించుచున్న బ్రిటిషుసైన్యమును కలిసికొనుటకై బిజర్టా నుంచి అమెరికను సేన ట్యూనిస్ నగరం వైపు ఆగ్నేయముగా వచ్చుచున్నది. ఎలాసిదుకు ఆగ్నేయంగా 7 మైళ్లవరకు అమెరికనుసేన ముందుకు వచ్చింది.

బిజర్టానుంచి వచ్చే అమెరికను సేనయున్నూ ట్యూనిస్‌నుంచి వచ్చే బ్రిటిష్ సేనయున్నూ కలిసికొన్నయెడల ట్యునీసియాలో మిగిలియున్న జర్మనుసేన రెండుభాగాలుగా భేదించబడును. ఒకటి బిజర్టాకు ఆగ్నేయంగా చిక్కుపడియుండును.

రెండవది గాఫెటు ఎల్‌మటూహా పశ్చిమ భాగంలోని మెట్ట ప్రదేశంలో చిక్కుపడి యుండును.

బిజెర్టాలోయకు తూర్పుగానున్న మెట్ట ప్రదేశంలో మిగిలియున్న జర్మనుసేనకూడా అక్కడ చిక్కుపడిపోవును. టెబూర్బాను న్నూ జెడెడానున్నూ బ్రిటిష్‌సేన ఆక్రమించుటవల్ల యెజెర్డాలోయవద్దనున్న శత్రుసేన బంధింపబడిన దగును. కొన్నిచోట్ల శత్రుసైనికులు పోరాడకుండా తమ ఆయుధ పరికరములు మిత్రసేనలకు చేజిక్కకుండా పాతిపెట్టుచున్నారు.

ట్యూనిసు నగరమున్నూ బిజెర్టాయున్నూ పూర్తిగా మిత్రసేనవశమం దున్నది.

స్థితులుగాని, బ్రిటిషుప్రభుత్వవైఖరి గాని ఈ అశ కెంత మాత్రం అవకాశ మివ్వడంలేదు. ఆ వైఖరి మారనంతవరకూ రాజప్రతినిధి రాముడైనా వొకటే, రావణుడైనా వొకటే.

ఆరకాను యుద్ధం

యుద్ధతీవ్రత తగ్గుటకు కారణాలు

ఢిల్లీ, మే 1:—

మాంగ్డాకున్నూ బూతెడాంగుకున్నూ, మధ్యనున్నరోడ్డును జపానుసైనికులు ఖైదీచుటకు వచ్చిరి. పెద్దఫిరంగులను పెద్ద బలమైన జపానుసేన వచ్చింది. అందువల్ల బూతెడాంగునుండి బ్రిటిషుసైన్యం వాయవ్యంగా పోయినది. మాంగ్డా యీరుడాంగు రస్తా చాలా దుర్గమపర్వతముల మధ్యనుంచి పోతోంది. అందువల్ల యీతెడాంగులోని మనసేన రెండుగా చీలిపోయి, ఒకభాగం ఉత్తరంగాను ఇంకొకటి పశ్చిమంగాను పోయినది. చాలా తీవ్రపోరాటం జరిగింది కాని శత్రువునకు చాలానష్టం కలిగెను.

ఈ ప్రాంతం రహదారికి సౌకర్యమైనది కాదు. అందువల్ల యిచట చేరిన శత్రువు ముమ్మందు ఏమి చేస్తాడో చెప్పలేము.

మన్యజ్వరం హెచ్చు

యీ ప్రాంతంలో మన్యజ్వరాలు హెచ్చుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోని ఆదివాసులు యిచటి నీళ్లకు అలవాటుపడి ఉంటారు. ప్లీహోదరము చాలామందికి ఏర్పడుతుంది. దీనితో సమానమైన మన్యజ్వరప్రాంతం పశ్చిమ ఆఫ్రికాఖండమైయున్నది. మడగాస్కరు దీవిలోకూడా ప్లీహము పెద్దదగును. ఇక్కడ వర్షాలు అపరిమితం. మన్యజ్వరప్రతిక్రియలనుకూడా చెయ్యలేము. ఇచటి బ్రిటిష్ సేనలు మన్యజ్వరపీడితమగుచున్నవి.

ఆరకానుయుద్ధం చల్లారిపోవుటకు కారణాలు

ఆరకానుయుద్ధం తీవ్రంగా సాగింపబడక శీఘ్రంగా చల్లారిపోవుటకు యీక్రింది కారణములు కలవు.

1. ఆక్యాబుకు పట్టుకోవలెననిన్ని మాయావ్య సంకల్పములోని జపానుసేనలను తరిమివేయవలెననిన్ని బ్రిటిషువారు సంకల్పించిరి. కాని యీ దండయాత్రకు కావలసిన్ని నావలు లభించలేదు.

2. గతసంవత్సరాంత్యభాగంలో నేరేగంగా జపానువారిని మాంగ్డా బూతెడాంగులలోనుండి తరిమివేసినప్పుడు ఇంకా వేగంగా ముందంజ వేయవలసినది కాని అకాల వర్షాలవల్ల త్వరితంగా ముందంజ వేయలేకపోయితిమి. వర్షంవల్ల యుద్ధసామగ్రులను తెప్పించుకో లేకపోయినాము. మాయ్యూ నదిమీద పంపాను లనే పడవలు గంటకు రెండు మైళ్లకంటె ఎక్కువ వేగంగా పోజాలవు. స్టీములాంచీలు ఉన్నట్లయితే రాతెడాంగును పట్టుకొనేవాళ్లం. రాయలు ఇండియన నాకాదళ నావలుకూడా బ్రిటిషు సేనలను తీసికొనివచ్చుటకు వినియోగింపబడలేదు.

(3) క్రొత్త బ్రిటిషు సేనలను విరివిగా తీసికొని రాలేకపోవుటవల్ల జపానువాళ్లు వచ్చేమార్గాలను అరికట్టజాలక పోయినాము.

(4) డక్బేకువద్దను రాతెడాంగువద్దను మేము జపానువారిపై తీవ్రంగా ఫిరంగులను కాల్చుటవల్ల జపానువారు రోషపూరితులై బ్రిటిషుసేనను అరికట్టవలెనని సంకల్పించిరి. జపానుసేనలు ముందుకు ప్రక్కవాటుగా వచ్చుచున్నప్పుడు మేము రహదారి సౌకర్యాలు లేని ఆ ప్రాంతంలో ఉండలేక మాంగ్డాకు బూతెడాంగుకు వచ్చివేసితిమి.

(5) అచటికి పంపబడిన భారతీయ పటాలములు విశేష శిక్షణంగాని అనుభవంగాని లేనటువంటివై యున్నది. అరణ్యప్రాంతాల పోరాటం తెలియని బ్రిటిషు పటాలములు అవి.

(6) ఇచటనున్న బ్రిటిషు సైనికులలో చాలామంది మన్యజ్వరాలవల్లనే మంచమెక్కి ఆస్పత్రులకు చేరిరి. అందువల్లనే వారిస్థానే అనుభవంలేని కొత్త పటాలములు పంపబడెను.

(7) 15 రోజులు అడవిలో ఉంచినంత మాత్రాన మన పటాలములకు అరణ్యయుద్ధ శిక్షణం పూర్తియైనదనుటకు వీలులేదు. బ్రిటిషువారి ఇండియను సైనికులకంటె జపాను సైనికులు చాలా కష్టజీవితమునకు అలవాటు పడినవారు. జపానుసైనికులకు బియ్యపు అన్నంతిని ఎంతపాటు అయినా చేస్తారు. బ్రిటిషు సైనికులకు డబ్బాలలో నింపిన ఆహారవస్తువులు కావాలి. జపాను సోల్జరులకంటె, భారతీయ సైనికులకు ఎక్కువ ఆహారంకావాలి.

జపాను బూతెడాంగును ఆక్రమించి తమవంశంలో ఉంచుకొంటారో మన్యజ్వరంతోను బ్రిటిషు బాంబులతోను అక్కడ తమసేనలను నాశనంచేసుకుంటారో తెలియదు. వర్షాలు త్వరగానే అక్కడ ప్రారంభం కాగలవు. ఈవర్షాలలో వారిని అక్కడనుంచి తప్పించగల వారెవ్వరుండరు.

ఏనగుల పారంగం

మాంగ్డా బూతెడాంగు రోడ్డుమీద ఒక కొండ పారంగం ఉంది. అచట ఒకనాటిరాత్రి ఒక ఏనుగు అడ్డంవచ్చింది. బ్రిటిషు సిపాయిలు దానిమీద తుపాకులు కాల్చినా లక్ష్యంచేయక ఆ సిపాయిలను నెట్టివేసింది.

బెజవాడ కొట్లాట నిష్పాక్షికమగు విచారణ

మద్రాసు ప్రభుత్వానికి శ్రీ కేశవరావుగారి విజ్ఞప్తి

బెజవాడ, మే 9:—

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షులు శ్రీ పంద్రంగి కేశవరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

బెజవాడలో కొట్లాటలనుగురించి మదరాసుపత్రికలలో ప్రకటింపబడిన వార్తలు పరిగావు. ఈ కొట్లాటలో దెబ్బలుతగిలిన వారిసంఖ్య ముస్లిములకంటె హిందువులే చాల అధికము. ముస్లిము లగ్గినము గాగల స్థానిక పోలీసువారు బాధపెడతారేమోనని భయముచే, దెబ్బలుతగిలిన హిందువులలో చాలమంది ప్రయివేటుడాక్టర్లచేత చికిత్స చేయించుకున్నారు. వారు పోలీసువారికి ఫిర్యాదు చేయలేదు. కొట్లాటనుగురించి నిష్పాక్షికమైన విచారణము జరుపవలెనని నేను నిన్న మదరాసు ప్రభుత్వమువారికి తంతి నంపితిని.

ఇప్పటివరకు పోలీసువారు హిందువులను మాత్రమే అరెస్టుచేసిరి. ముస్లిములలో ఒక్కరినిగూడా అరెస్టుచేయలేదు.

ఈ యుదంతములనుగురించి నిష్పాక్షికులగు ఇతరులనే విచారణజరిపించటం చాలా అవసరం.

బెజవాడలో సౌమ్యపరిస్థితులు

బెజవాడ, మే 8:—

బెజవాడలో హిందూ మహమ్మదీయ కొట్లాటల అనంతరం నగరము ఈరోజున చాలా ప్రశాంతముగా వున్నది. గత రాత్రి బెజవాడ స్టేషనుకి సబ్ మేజస్ట్రేటుగారు 144 సెక్షనుక్రింద పదిరోజులవరకు ప్రజలు ఆయిదుగురుకన్న ఎక్కువ చేరరాదని నిషేధిస్తూ వుత్తర్వును ప్రకటించిరి. బజారులన్నియు పోలీసుకాపలాతోనే వున్నవి. దుకాణములు తెరువబడినవి.

శాంతిపరిస్థితులు కలుగజేయుటకు మునిసిపల్ వైస్ మెడ్ రావుసాహెబు డాక్టరు గోవిందరాజులనాయుడు, వకీలు ముద్దా నారాయణశర్మగార్లు అధికంగా శ్రమ తీసికొనిరి. వీరువుభయులున్ను నిన్న వుదయము నుండి రాత్రియంతయుబజారులలో తిరుగుతూ ప్రశాంతిని కలుగజేసిరి.

మహమ్మదీయులలో తొమ్మిదిమందికిన్ని హిందువులలో పదిహేనుమందికిన్ని దెబ్బలు తగిలినవని విచారణవల్ల తెలియుచున్నది. హిందువులు ప్రయివేటు డాక్టర్లచేతనే మహమ్మదీయులు గవర్నమెంటు ఆసుపత్రియందును చికిత్సపొందుచున్నారు. (స్వ. వి.)

ఖమ్మం మెట్టుకు న్యూస్ వెండరు కావాలి

నైజాం ఇలాకా ఖమ్మంమెట్టు మరియు పరిసరగ్రామాలలో మా పత్రికలను వారి స్వంతభాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావాలి. రూ. 200/- ధరావతు చెల్లించగలవారే దరఖాస్తులు పంపవలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

రూ 1000/- లు గణించుకొనండి

అమెరికన్ న్యూ గోల్డువారి సరికొత్త డిజైను, అందమైన ఆభరణాలు. వెనిపోసులు జత రూ. 3/-, గాజులు జత రూ. 3/-, ఉంగరాలు ఒక్కొక్కటి రూ. 2/- తాయిత్తులు ఒక్కొక్కటి రూ. 10/-, చేతిగడియారంగొలుసు ఒక్కొక్కటి రూ. 3/-, చొక్కా కఫ్‌స్టడ్సు జత రూ. 2/- ఏజన్సీ రమతులు ఉచితము. ప్యాకింగ్‌కు, పోస్టేజికి రు 0-11-0 లు పంపితే అన్ని ఆభరణాలు శాంపిల్సు ఉచితంగా పంపబడును. F-1(2-85)

FEDERAL INDUSTRIES,
(A. P.) P. B. 330, Lahore.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అనాలు కమీషనును కూడ తగ్గించవలసినది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చవలసినది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.